
సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
మంగళవారం 09, జూలై 2024 పేజీలు : 4




# ఫీజుల పేరుతో దోపిడీ

- చదువు చారెడు,ఫీజులు బారెడు...
- తల్లిదండ్రుల బలహీనత పెట్టు'బడి'...
- అధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులు విలవిల...
- దశాబ్దాలుగా ఇదే తీరు...
- విద్యాశాఖలో మార్పు రాదు...
- నిబంధనలు పట్టించుకోని ప్రవేట్ విద్యాసంస్థలు...
- మార్గదర్శకాలు పాటించని పాఠశాలపై చర్యలు శూన్యం...
- పేరుకే విద్యాశాఖ అధికారి వత్తాసు మొత్తం ప్రైవేట్ కేనటా...
- ప్రైవేట్ స్కూళ్లకు వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి
- పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలు నియమ నిబంధనలను పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నాయి. కనీస మార్గదర్శ కాలు పాటించకుండా జీవో 1ని తుంగలో తొక్కుతూ అధిక ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంల పేరిట వ్యాపారాలు కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా నిబంద నలను పాటించకుండా అనేక పాఠశాలల యాజమాన్యాలు వ్యవహరి స్తున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు మాత్రం చేష్టలుడిగి చూస్తున్నారన్న అపవాదును ఎదుర్కొంటున్నారు. పర్యవసానంగా విద్యాహక్కు చట్టం అనేది కేవలం కాగితాలకే పరిమితమైంది. విద్యార్థుల సంక్షేమం కోసం రూపొందించిన చట్టాలు కార్పొరేట్ స్కూళ్లకు దాసోహం అయిపోతున్నాయి. మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అనేక ప్రైవేటు విద్యాలయాలు విద్యాహక్కు చట్టాన్ని కానీ, తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జిఓ ఎమ్ ఎస్ 1 ను కానీ అనుసరించకుండా ఇష్టారీతిలో వ్యవహ రిస్తున్నప్పటికీ వారిని నిలువరించే చర్యలు మాత్రం కానరావడం లేదు. కనీస నిబంధనలను పాటించకుండా నిర్ణీతవసతులు కల్పిం చకుండా స్థాపించిన పాఠశాలల్లో ఫీజులు మాత్రం లక్షల్లోకి చేరిపోయాయి.

2లో..

- మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్




# కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /(అక్షరం న్యూస్ ):** కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు.సోమవారం సిరిసిల్ల పర్యటనలో భాగంగా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామ ము లో మహిళ సంఘం భవనము చుట్టూ ప్రహరీ గోడ, మరుగుదొడ్ల పనులకు సంఘ సభ్యులు, స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన భూమి పూజ చేశారు..3 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరంభవనం ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్‌ను వివిధ సంఘం, నాయకులు శాలువాలతో మిగతా2 లో..

# 21 కేజీల గంజాయి స్వాధీనం

**ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రెండు కార్లు, 04 సెల్ ఫోన్ లు సీజ్**

భద్రాద్రికొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/అక్షరం న్యూస్ : పట్టణ పరిధిలోని 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భావన బార్ అండ్ రెస్టారెంట్ ప్రక్కన గల రైల్వే స్థలంలో పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నరు. అనం తరం వారి వద్ద ఉన్న రెండు వాహనాలను తనిఖీ చేయగా గంజాయిని గుర్తించడం జరిగిందని త్రీటౌన్ సిఐ శివప్రసాద్ తెలియజేశారు. వీరి వద్ద నుండి సుమారుగా 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన రెండు కార్లలో ఏడుగురు వ్యక్తులు ఇట్టి గంజాయిని హైదరాబాద్ మరియు సిద్దిపేట నందు విక్రయించడానికి తరలిస్తున్నట్లుగా విచారణలో తెలిసిందన్నారు. ఏడుగురు నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టు నకు తరలించడం జరిగిందని సీఐ తెలిపారు.



## ప్రజావాణి దరఖాస్తులను
# వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై వినతులు సమర్పించేందుకు వచ్చిన దరఖాస్తుల నుండి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) డేవిడ్, లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలను క్లుప్తంగా వింటూ సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సోమవారం నాడు, రెవెన్యూ శాఖ 50డిఆర్డిఏ 10 విద్యుత్ శాఖ 2, మున్సిపల్ శాఖ 8, పోలీస్ 2, వైద్య ఆరోగ్యశాఖ 1, ఇలా వివిధ విభాగాలకు చెందిన మొత్తం (205) దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నర్మద, సీపీఓ సుబ్బారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కళావతి బాయి, డివిఎచ్ఓ మరియన్న, డిఈఓ రామారావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీకి దొరికిన హవేలీ ఘనపూర్ ఎస్ఐ




**మెదక్ బ్యూరో, హవేలిఘన్పూర్, (అక్షరం న్యూస్):** పోలీసులు సీజ్ చేసిన టిప్పర్ రిలీజ్ కోసం డబ్బులు డిమాండ్ చేసిన మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ ఎస్ఐ అనంద్ గౌడ్.. ఏసీబీ అధికారుల వలకు చిక్కాడు. బాధితుడు పూల గంగాధర్ ఇచ్చిన సమాచారంతో సిద్ధమైన ఏసీబీ అధికారులు.. పోలీస్ స్టేషన్ సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద ఎస్ఐ ఏజెంట్ మస్తాన్ ద్వారా 20 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో ఏసీబీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ కథనం ప్రకారం వివరాలు ఇలా వున్నాయి. గత నెల మిగతా2 లో..

- సీజ్ అయిన టిప్పర్ రిలీజ్ కోసం డబ్బులు డిమాండ్ చేసిన మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ ఎస్ఐ అనంద్ గౌడ్..
- ఏసీబీ అధికారుల వలకు చిక్కాడు.
- ఏజెంట్ మస్తాన్ ద్వారా 20 వేలు వసూలు
- ఎస్ఐపై కేసు నమోదు
- ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ వెల్లడి

# పంచాయతీ కార్మికులకు వెంటనే జీతాలు విడుదల చేయాలి..



**- సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయికి వినతి అందించిన కార్మికులు..**

**ఖమ్మం/ తల్లాడ జూలై 8 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారు. మాకు సుమారుగా ఎనిమిది నెలల నుండి, పంచాయతీ కార్మికుల జీతభత్యాలు రావడం లేదు. ప్రభుత్వం మల్టీ పర్పస్ రద్దు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రభుత్వం నుండి నేరుగా వేతనాలు రావాలి.. ప్రతి నెల జీతం వచ్చే విధంగా ఏర్పాటు చేయాలి. అనే సమస్యల మీద సత్తుపల్లి శాసన సభ్యులైన మట్ట రాగమయి దయానందకి తల్లాడ లో వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, మా సమస్యలను కచ్చితంగా నెరవేరుస్తున్నానని వివరించారు. తల్లాడ ఎంపీడీవో చంద్రమౌళికి కూడా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో, ఇమ్మడి రామకృష్ణ, బొగ్గుల కృష్ణారెడ్డి, శివ, కృష్ణ, వెంకటేశ్వర్లు, మురళి, వెంకటేశ్వర్లు, లాజరు, దేవదానం, సైదులు, నవీను, రామకృష్ణారెడ్డి, తిరుమల రావు, గాంధీ,, మురళి,



చంద్ర, ప్రభాకర్, మిగతా చాలామంది పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# తల్లాడలో వైయస్సార్ జయంతి వేడుకలు..

**ఖమ్మం/తల్లాడ జూలై 8 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తల్లాడ లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రింగ్ రోడ్డు సెంటర్ లో వైఎస్ఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా వైయస్సార్ అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించారని గుర్తు చేశారు. ఇప్పటికీ కూడా ఆయన అందించిన ఫలాలు ప్రజలకు అందుతూనే ఉన్నాయన్నారు. అలాంటి మహానుభావుని వేడుకలను నిర్వహించటం



సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటేరు వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి మూకర ప్రసాదు, భద్రారెడ్డి, మొక్క బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్దిదారులకు గ్యాస్, విద్యుత్ సబ్సిడీ అందించాలి




**- సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా...**

**మహబూబాబాద్ /గార్ల /జులై 8/అక్షరం న్యూస్:**

ప్రజా పాలన కార్యక్రమం లో గ్యాస్ సబ్సిడీ, విద్యుత్ సబ్సిడీ కోసం దరఖాస్తులు చేసుకొని,అధికారుల తప్పిదం కారణంగా దరఖాస్తు లు రిజక్ట్ అయిన లబ్ధిదారులకు మరలా దరఖాస్తులు స్వీకరించి గ్యాస్, విద్యుత్ సబ్సిడీ లు తక్షణమే అందించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సిపిఎం గార్ల మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న నిరుపేద అర్హులైన లబ్ధిదారులకు అధికారుల నిర్లక్ష్యం మూలంగా పథకాలకు దూరం అవుతున్నారని అన్నారు.సీపీఎం గార్ల మండల కమిటీ అధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించారు. అనంతరం తహశీల్దారు రవీందర్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా,మండల నాయకులు భూక్య హరి, వి వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, కె రామకృష్ణ, యం అశోక్,అన్నం శ్రీనివాసరావు,వీరన్న, కొండయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల పేరుతో దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)



నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల యాజమాన్యాలు పుస్తకాల పేరిట, స్కూల్ యూనిఫాంల పేరిట వ్యాపారాన్ని సాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఆదిశగా కనీసం కన్నెత్తికూడా చూడడం లేదు. ఈ విషయమై అనేక ఫిర్యాదులు అందుతున్నప్పటికీ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న విద్యాలయాలపై చర్యలు చేపట్టని అధికారుల తీరు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ విద్యాశాఖ ఉన్నాత అధికారులు ఎలాంటి తనిఖీలు చేయకపోవడం అనుమానాలకు తావిస్తుంది. నియమనిబంధనల ప్రకారం ప్రతీ పాఠశాలలో వారి వార్షిక ఫీజులు తీసుకునే నిర్ణయం గవర్నింగ్ బాడీ పై ఆధారపడి ఉంటుంది. ప్రతీ పాఠశాల ఆదాయ వ్యయాలను బేరీజు వేసుకుని గవర్నింగ్ బాడీ ఆమోదం పొంది ఫీజ్ స్ట్రక్చర్ విద్యాశాఖ కార్యాలయంలో అప్పజెప్పి ప్రతీ పాఠశాలలో అందరికి కనిపించే లాగా నోటీసు బోర్డులో పెట్టాలి. కానీ ఈ నియమనింధకలను ఎన్ని పాఠశాలు పాటిస్తున్నాయో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ ఉన్నత అధిరులకు తెలియదంటే ఆశ్చర్యమే. ఇలా అడ్డగోలుగా వార్షిక ఫీజులు, పుస్తకాల ఫీజులంటూ ఒక్కో విద్యార్థి నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నాత అధికారులు స్పందించి తనిఖీలు జరిపి స్కూల్ ఫీజ్ స్ట్రక్చర్ ను అనుసరించి ఫీజులు వసూలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావంతులు కోరుతున్నారు.

# ఏసీబీకి దొరికిన హవేలీ ఘనపూర్ ఎస్ఐ

(మొదటి పేజీ తరువాయి)



26 న స్పెషల్ పార్టీ పోలీసులు అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ సీజ్ చేసి హవేలి ఘనపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ టిప్పర్ రిలీజ్ కోసం 30వేలు లంచం ఇవ్వాలని ఎస్ఐ ఆనంద్ గౌడ్ యజమాని పూల గంగాధర్ ను డిమాండ్ చేశాడు. 20 వేలకు ఒప్పందం కుదిరింది. గత నెల 28న బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఒప్పందం ప్రకారం 20 వేలు ఒక ప్రైవేటు వ్యక్తి మస్తాన్ ద్వారా సోమవారం బాధితుడు డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీంతో ప్రైవేట్ వ్యక్తి మస్తాన్ తో పాటు ఎస్ఐని ఏసీబీ అధికారులు అదుపు లోకి తీసుకొన్నారు. 20 వేలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ సుదర్శన్ తెలిపారు.

# కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)



సన్మానించారు, వినతి పత్రాలు అందచేశారు ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు కేవలం ఎన్నికల వరకే అని అన్నారు. విమర్శలకు తావు లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా, మండల, గ్రామ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు

## నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 08/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ వార్డులో జలమండల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. అక్కడున్న స్థానికులను నీటి గురించి అడిగి తెలుసుకున్నారు. తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు మేనేజర్‌కు వివరించారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా నీటిసమస్యను పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఎక్కడ నీటి సమస్య ఉందో అక్కడ సత్వరమే చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కార్పొరేటర్ సాగర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు

**- మైలారం ప్రదీప్‌కుమార్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 08/ అక్షరం న్యూస్ :** బోనాల ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి ఎల్లమ్మ ఆలయం వద్ద చర్యలు తీసుకుంటున్నామని మైలారం ప్రదీప్‌కుమార్ అన్నారు. సోమవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలోని ఎల్లమ్మ గుడి దగ్గర మట్టితో కూడుక పోయిన గుడిని బాగు చేయించారు. ఈ సందర్భంగా మైలారం ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ తన సొంత నిధులతో శుభ్రం చేయించినట్లు వివరించారు. ఆషాఢంలో భోనాలు తీసుకువచ్చే భక్తులు ఎఆలంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు.

## ఎస్సై కుటుంబానికి న్యాయం జరగాలి



**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/ జులై8(అక్షరం న్యూస్):** గంభరావుపేట మండలం తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వ రావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ జూన్ 30న మహబూబాబాద్ లో ఆయన పురుగుల మందు తాగి ఆత్మహత్యత్నం చేసుకోగా యశోద ఆసుపత్రిలో రాత్రి మృతి చందగా ఈ మృతికి కారకులైన అగ్రకుల అహంకారి సిఐ జితేందర్ రెడ్డి కానిస్టేబుల్స్ సన్యాసినాయుడు సుభాని శేఖర్ శివనాగరాజ్ కారణమని తన భార్య ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసిన డిపార్ట్మెంట్ వాళ్ళు వీళ్ళపై కఠిన చర్య తీసుకుని వీరిని విధులనుంచి తొలగించాలని తొలగించని ఎడల రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు చనిపోయిన ఎస్ఐ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి ప్రకటించని వేళలా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని తెలంగాణ మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రండిమాండ్ చేస్తూ ఒ ప్రకటనలో తెలియజేశారు.

# వైఎస్ఆర్ రాజకీయాల్లో విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనం

**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు**

**- ఘనంగా వై ఎస్ ఆర్ జయంతి వేడుకలు**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -08(అక్షరం న్యూస్ ):** దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 75వ పుట్టినరోజు వేడుకలను ముస్తాబాద్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్బంగా పట్టణ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ

మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు అమోఘం అని అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచీల మారాయని, ముఖ్యంగా రైతులకు ఉచిత విద్యుత్ పథకం, రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ, 104, 108 అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజ్ రీ-ఇంబార్సుమెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించడం, అర్హత కలిగిన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లు పథకం, ఇందిర జల ప్రభ ద్వారా పేదలకు బోర్లు వేయించడం లాంటి అత్యున్నత పథకాలతో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని పెంచి, దేశం మొత్తం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని కొనియాడారు. వైఎస్ఆర్ రాజకీయాల్లో విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనముఅని ఎందరో అసాధ్యమనుకున్న పథకాలను సుసాధ్యం చేసిన ఘనత వై.ఎస్.దేనని వారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి లు కొండం రాజిరెడ్డి, మిరియాల్ కార్ శ్రీనివాస్, పెద్దిగారి శ్రీనివాస్, సీనియర్ నాయకులు వుచ్చిడి బాల్ రెడ్డి అగుళ్ళ రాజేశం, కరెడ్ల కొండల్ రెడ్డి, దీటి నర్సింలు, తాళ్ల విజయ్ రెడ్డి, తలారి నర్సయ్య , కొప్పు రమేష్, రంజాన్ నరేష్, మిడిదొడ్డి భాను, శీల ప్రశాంత్ మాధాసు అనిల్, సారగొండ రాంరెడ్డి,తుపాకుల శ్రీనివాస్, తుర్కపల్లి నాగరాజ్, మచ్చ కొండయ్య, బాలసాని శ్రీనివాస్,కధిరే సతయ్య,ధికొండ దశరథ్, పోతారం నవీన్, నవీన్, వడ్లకొండ భరత్ , ఈర్ల రాజలింగం,మహేష్ రెడ్డి,తదితరులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం..






**- రాయల రామును అభినందించిన ఎమ్మెల్యే..**

**- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్**

**ఖమ్మం/ తల్లాడ జూలై 8 (అక్షరంన్యూస్):** వైద్య వృత్తి అంటే ఎంతో గొప్పది అని సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం తల్లాడ లో కాంగ్రెస్ నాయకుడు రాయల రాము ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ మట్టా రాగమయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ వైద్యులతో బీపీ చెక్ అప్ చేయించుకొని కంటి పరిక్ష చేయించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ సత్తుపల్లి నియోజక వర్గంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు అందించడమే తమ ధ్యేయమని, ప్రతి గ్రామంలో వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని, జిల్లా మంత్రుల సహాయంతో సత్తుపల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున 100 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, తల్లాడ పిహెచ్ ని అప్ గ్రేడ్ చేసి మరింత వైద్య సేవలు అందిస్తానని తెలిపారు .తల్లాడలో రాయల రాము ప్రజల కోసం వైద్య సేవలు అందించడం పెద్ద పెద్ద ఆస్పటల్ నూ పిలిపించి ఈ ప్రాంత ప్రజలకు ఉచిత సేవలు అందించడం అభినందనీయమని ,ఇదే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వారి పరిధిలో చేతనైన అంతవరకు ప్రజలకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆమె కోరారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జ ౯దినోత్సవ సందర్భంగా ఇలాంటి క్యాంపులు నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా ఉచిత వైద్య సేవలు అందించేందుకు వచ్చిన వైద్యులకు సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, దిరిశాల నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, మాజీ జెడ్పిటిసి మకార ప్రసాద్, కంచెపోవు వెంకటేశ్వర్లు,మరెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్, గణేషుల రవి, అయినాల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.





# మాదిగ దండోరా సభలో పాల్గొన్న చొప్పదండి ఎమ్మార్పీస్ నాయకులు



**చొప్పదండి/ కరీంనగర్, జులై 08 (అక్షరం న్యూస్ ):** ఎమ్మార్పీఎస్ తెలంగాణ రథ సారధి, రాష్ట్ర అధ్యక్షులు టైగర్ మేడి పాపన్న ఆదివారం రోజున రవీంద్ర భారతిలో మాదిగ దండోరా 30 సంవత్సరాల సదస్సును ఏర్పాటు చేసినారు.ఈ సదస్సులో మాదిగ మేధావులు ఈ 30 సంవత్సరాల ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ కోసం పనిచేసినవంటి మాదిగ ఉద్యమకారులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల యొక్క దండోరా ఉద్యమం సమాజంలో మాదిగల ఆత్మగౌరవాన్ని ఎంతో పెంచినదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఉధృతంగా సాగిన దండోరా ఉద్యమంలో మేడి పాపయ్య మాదిగ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం తనపై అనేక కేసులు పెట్టిన భయపడక ఉద్యమమే లక్ష్యంగా ముందుకు సాగిపోయినా%శీ% మలిదశ ఉద్యమ వ్యవస్థాపకులు మేడి పాపన్న నాయకత్వంలో తెలంగాణ 33 జిల్లాలో దండోరా ఉద్యమం ఎంతో బలంగా ఏర్పడిందండటానికి నిన్న జరిగిన సదస్సు విజయం చెబుతున్నదని,ఇప్పుడు రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మేడి పాపయ్య ప్రతి గ్రామం,మండలం,జిల్లాలో మేడి పాపయ్య నాయకత్వాన్ని hhhhrrbబలపరుస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు దండోరా ఉద్యమ వందనాలు తెలియజేస్తున్నామన్నారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు పాపన్న ఈరోజు ఒక రోల్ మోడల్ గా నిలబడి మాదిగ జాతి కోసం అహర్నిశలు కష్టపడుతూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ జాతి సంక్షేమ%శీ% హక్కులకై పాపన్న నాయకత్వంలో సాధించుకోవాలని మనందరం పాపన్న వెంట ఉండి సంఘాన్ని ప్రతి జిల్లాలో ప్రతి నియోజకవర్గాలలో మండలాల్లో గ్రామాలలో బలోపేతం చేసే బాధ్యత మన అందరి పైన ఉన్నది. రవీంద్ర భారతికి తరలివచ్చిన ఎమ్మార్పీస్ నాయకుల అందరికీ యువకులకు దండోరా ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల లక్ష్మన్, యూత్ jilj ఉపాధ్యక్షులు అంబాల రాజు సోషల్ మీడియా కన్వీనర్ దీకొండ రాజబాబు జగిత్యాల యూత్ అధ్యక్షుడు దీకొండ అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ని పరామర్శించిన ఎమ్మార్పీస్ చొప్పదండి నాయకులు



**చొప్పదండి /కరీంనగర్, జులై 08(అక్షరం న్యూస్ ):** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి మేడిపల్లి రూపాదేవి కొద్ది రోజుల క్రితం మరణించగా, హైదరాబాద్ లోని మేడిపల్లి నివాసం లో ఎమ్మార్పీస్ నాయకులు ఎమ్మెల్యే ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గజ్జెల లక్ష్మన్,ఉపాధ్యక్షులు అంబాల రాజు కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి ,కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దీకొండ రాజబాబు, జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షులు దికొండ అజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## మేడం..వెళ్ళొదంటూ ఏడ్చిన విద్యార్థులు..

**- భావోద్వేగానికి లోనైన టీచర్**

**- ఉపాధ్యాయిని బదిలీపై విద్యార్థులు కంటతడి**



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్ /జులై -08(అక్షరం న్యూస్ ):** ఉపాధ్యాయులంటే చాలా మంది విద్యార్థులకు భయమో.. భక్తో ఉంటాయి. ఇచ్చిన హెూం వర్క్ చేయకపోతే తిడతారనో.. పరీక్షల్లో మార్కులు తక్కువొస్తే కొడతారనో.. టీచర్లంటే పిల్లకు భయం మొదలవుతుంది. తమకు విద్యాబుద్ధులు చెప్పే ఉపాధ్యాయులంటే సాధారణంగానే భక్తిభావం ఉంటుంది. అయితే.. తమ ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తుంటే.. వెళ్లొద్దంటూ కన్నీళ్లు పెట్టుకుంటున్నారంటే.. వారిపై ఉన్నది భక్తిభావమో, భయమో కాదు.. ప్రేమ. అలాంటి సన్నివేశాలే ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో ఓరుగంటి పద్మ కళ అనే ఉపాధ్యాయిని గత 8సంవత్సరాల నుండి విద్యా బోధన చేస్తున్న క్రమంలో ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామంలోని ప్రాథమిక స్కూల్‌కు బదిలీ అయ్యారు . దీంతో చివరి రోజున..ఆమె స్కూల్‌కి వచ్చి వెళ్తున్న క్రమంలో.. పిల్లలంతా కలిసి గేటు దగ్గర అడ్డుకున్నారు. మేడం ట్రాన్స్‌ఫర్ అవ్వడానికి వీల్లేదంటూ.. గేటుకు అడ్డుగా నిలబడి కన్నీళ్లు పెట్టుకున్నారురు. చిన్నారుల ప్రేమ చూసి భావోద్వేగానికి లోనైన ఉపాధ్యాయిని .. ఆ చిన్నారులను దగ్గరికి తీసుకుని బుజ్జగించారు . పేవరెట్ మేడం కదా.. ఏడ్చుకుంటూ పంపించొద్దని.. నవ్వుతూ పంపించాలని కోరారు . ఎవ్వరూ ఏడవొద్దని.. తాను మళ్లీ వస్తానంటూ సముదాయించి.. మనుసుకు కష్టంగా ఉన్నా అక్కడి నుంచి బరువైన హృదయంలో బయటికి వెళ్లారు .ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని, ఎక్కడ ఉన్నా మీ మేలు జరగాలని కోరుకుంటూ అవసరమైన సహకారం అందిస్తానని విద్యార్థులను ఓదార్చారు. విద్యార్థినులు ఆమె పై అభిమానంతో ఉద్వేగభరితమైన క్షణాలను చూసి ఉపాధ్యాయులు కూడా భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉన్న అనురాగం గ్రామస్తులను, తల్లిదండ్రులను కట్టిపడేసింది

## రత్నగిరిలో పోలీసుల కళాజాత




**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 08 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో వంగర పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన కళాజాత ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు హాజరై గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, బాల కార్మికులు, చేతబడి లపై అవగాహన కల్పించారు. గంజాయి, గుట్కా వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. సురక్షితమైన డ్రైవింగ్, సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. వయసు పై బడిన తల్లిదండ్రులను సురక్షితంగా చూసుకోవాలని, పలు అంశాలపై పాటల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో నాగమణి, విలియమ్స్, శ్రీనివాస్, నారాయణ, చిరంజీవి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి,ఎంపీటీసీ లకు సన్మానం



**కోహెడ/సిద్దిపేట,జూలై 8 (అక్షరం న్యూస్):** కోహెడ మండలం శనిగరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి,చంద్రం అద్వర్యంలో జడ్పిటిసి నాగరాజు శ్యామల మధుసూదన్ రావు, ఎంపీటీసీ కొంపెల్లి స్వప్న శశిధర్ సన్మానిచ్చిన మాజీ సర్పంచ్ లు కర్ర జయశ్రీ రవీందర్, గాదె శ్రీధర్, చక్రం శంకర్,మాజీ ఉప సర్పంచ్ దావా శివపార్వతి శేఖర్, మాజీ కోఆప్షన్ సభ్యులు రహీం, మాజీ వార్డు సభ్యులు, గొంటి కనకయ్య, ఆకుల రవి, అరిఫ్, గాజె నరేష్, బుడుగు సత్యనారాయణ,దొమ్మట రవీందర్ రెడ్డి, చామంతుల శ్రీధర్,కర్ర ప్రభాకర్, కర్ర మనోహర్, ఏఎన్ ఆశకార్యకర్తలు, అంగనివాడి టీచర్స్, ఐకెపి సీఐ లు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .

## కార్మికుల దీక్షల ఉద్యమానికి మహిళా సమాఖ్య సంఘీభావం



**భద్రాద్రికొత్తగూడెంజిల్లా/కొత్త గూడెం/జూలై9/అక్షరం న్యూస్ :** బొగ్గు బ్లాకుల ప్రయివేటీకరణను నిరసిస్తూ గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారానికి రెండో రోజుకు చేరుకుంది. రెండో రోజు దీక్షల శిభిరాన్ని సిపిఐ అనుబంధ మహిళా సమాఖ్య జిల్లా సమితి సభ్యులు సందర్శించి సంఘీభావం తెలిపి ధీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాఖ్య జిల్లా నాయకురాలు కె రత్నకుమారి మాట్లాడుతూ సింగరేణి సంస్థను కాపాడుకోవడం తెలంగాణ ప్రజల బాధ్యత అని అన్నారు. లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న సింగరేణి సంస్థపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సింగరేణి సంస్థ లేని తెలంగాణను చూడలేమని, బొగ్గు బ్లాకులను ప్రవేటీకరిస్తే సంస్థ కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అన్నివర్గాల ప్రజలు ఉద్యమబాట పట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకురాళ్లు భాగ్యలక్ష్మి, పొలమురి ధనలక్ష్మి, దార్ల లక్ష్మి, మద్దెల విజయలక్ష్మి, షాహిన్, షమీమ్, రేణిగుంట్ల లక్ష్మి, జ్యోతి, శాంతి, నాగమణి, గుంటి సునీత, బుజ్జమ్మ, లావణ్య, సుజాత, రమ్య, వాణి తదితరులు పాల్గొన్నారు.



## రహదారి నిర్మాణం కోసం బండి కి వినతి పత్రం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -08(అక్షరం న్యూస్ ):** కేంద్రం హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామానికి చెందిన యువకులు బండి పోతుగల్ పర్యటనలో భాగంగా ఛీకోడు గ్రామం నుంచి దుబ్బాక మండలం రేకులకుంట మల్లికార్జున స్వామి దేవాలయం వరకు రోడ్డు నిర్మాణం కల్పించాలని వినతి పత్రం అందచేసారు దీని పై కేంద్ర సహాయ మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు ఈ కార్యక్రమంలో బాధ నరేష్, కోటగిరి దేవేందర్, గన్నాల రమేష్ గౌడ్, ఊరడి రాజు, చర్ల పల్లి సుధాకర్ రెడ్డి, గున్నాల రమేష్ గౌడ్త దితరులు పాల్గొన్నారు